

అనుదినం.. జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్

08 పేజీలు | మంగళవారం 05 డిసెంబర్ 2023 | www.navatelangana.com

ఆర్మూర్‌లో ఇక అవినీతికి చోటులేదు

- ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి
- పట్టణంలో విజయోత్సవ ర్యాలీ

4లో..



అధికారంలో ఉంది మేమే

- నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటా
- ముత్యాల సునీల్‌కుమార్‌రెడ్డి

5లో..



అంతా బానే చేశాం కదా..


ఎందుకు ఓడామబ్బా..?

- ఓడిన అభ్యర్థుల్లో అంతర్మథనం
- ఓటమికి గల కారణాల అన్వేషణ
- బూత్‌ల వారీగా ఓట్లు బేరిజు వేసుకుంటున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు

'అందరిని అక్కున చేర్చుకున్నా.. అంతా బానే చేశాం కదా.. అయినా ఎందుకు ఓడాం' అంటూ ఓడిపోయిన అభ్యర్థులు తమ ఓటమికి గల కారణాల అన్వేషణలో పడ్డారు. ముఖ్యంగా బీఆర్ఎస్ అభ్యర్థులు... ఎక్కడ తప్పిదం జరిగిందో అని ఆరా తీస్తున్నారు. అభివృద్ధి చేశాం. సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందించాం. అయినా ఎందుకు ఓడిపోయాం' అంటూ ముఖ్య నాయకులను, కింది స్థాయి కార్యకర్తలతో ఆరా తీస్తున్నారు. సంక్షేమ పథకాలు అందరికి సరిగా అందకపోవడం, ముఖ్య అనుచరుల వైఖరి తదితర అంశాలను బేరిజు వేసుకుంటున్నారు. గెలిచే అవకాశం ఉండి ఓడిన కాంగ్రెస్ అభ్యర్థులు సైతం తమ ఓటమికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు. మండలాల, గ్రామాల వారీగా బూత్‌ల వారీగా వచ్చిన ఓట్ల సంఖ్య లెక్కలు వేస్తూ.. ఎక్కడ లెక్క తప్పామో చర్చించుకుంటున్నారు.

నవతెలంగాణ -నిజామాబాద్‌డెస్క్

కథనాలు లోపలి పేజీల్లో...



మంత్రి వర్గంలో చోటెవరికో..?

- తెరపైకి పలువురి పేర్లు
- రేసులో సుదర్శన్‌రెడ్డి, షబ్బీర్‌తో పాటు మదన్‌మోహన్
- ఉమ్మడి జిల్లాకు రెండు పదవులు ఖాయం


సుదర్శన్‌రెడ్డి


షబ్బీర్‌అలీ


మదన్‌మోహన్‌రావు

నవతెలంగాణ-లింగంపేట్/బోధన్

కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరనున్న నేపథ్యంలో మంత్రి వర్గంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎవరికి చోటు దక్కుతుందో అని ఆ పార్టీ శ్రేణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. మంత్రివర్గంలో ఉమ్మడి జిల్లా నుంచి పలువురి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. బోధన్ నుంచి గెలిచిన సుదర్శన్‌రెడ్డి, తన సీటును త్యాగం చేసిన షబ్బీర్ పేరుతో మదన్‌మోహన్‌రావు పేర్లు వినిపిస్తున్నాయి. వీరిలో ఇద్దరికి ఖచ్చితంగా మంత్రి వర్గంలో చోటు దక్కే అవకాశాలు ఉన్నట్టు ఆ పార్టీ నాయకులు పేర్కొంటున్నారు.

బోధన్ నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున 4 సార్లు గెలుపొందిన పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి మంత్రిగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నట్లు ఊహగానాలు వస్తున్నాయి. **మిగతా 2లో...**

వడగండ్లవానకు పత్తికి తీవ్ర నష్టం

- పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు


నష్టపోయిన పత్తిపంటను పరిశీలిస్తున్న అధికారులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

గత నెల 28వ తేదీనా కురిసిన వడగండ్ల వర్షానికి పత్తిపంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈదురుగాలతో కూడిన భారీ వర్షం కురియడంతో పెద్దమొత్తంలో పత్తి పంట దెబ్బతిన్నది. అయితే పంట నష్టం అంచనా వేసేందుకు అధికారులు పలు గ్రామాల్లో పర్యటించారు. డిచ్ పల్లి మండలం లోని ముల్లంగి, బర్దిపూర్ , ఆరెపల్లి గ్రామాల్లో పత్తి పంట నష్టం వాటిల్లిందని నిజామాబాద్ ఎడిఎ ప్రదీప్ కుమార్, మండల వ్యవసాయ శాఖ అధికారి రాంబాబు తెలిపారు. సోమవారం ముడు గ్రామాలలో నష్టపోయిన పంటలను రైతులతో కలిసి క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించారు. పై గ్రామాల్లో సుమారు 450 ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లిందని, నివేదికను ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. వారి వెంట సర్పంచ్, ఎంపిటిసి నర్సయ్య,ఎఈవో భావన, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

మంత్రివర్గంలో చోటెవరికో..?

-మొదటిపేజీ తరువాయి

గతంలో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు సుదర్శన్ రెడ్డి వైద్య విద్యా శాఖ మంత్రిగా, భారి నీటి పారుదల శాఖ మంత్రిగా పని చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ పెద్దలతో ఉన్న అనుబంధం, పార్టీలో సీనియర్ నాయకుడిగా గుర్తింపు ఉండడంతో ఆయనకు క్యాబినేట్‌లో మంత్రి పదవి ఖాయమని అంతటా చర్చలు సాగుతున్నాయి. సుదర్శన్ రెడ్డి మంత్రిగా బాధ్యతలు చేపడితే బోధన్ నియోజకవర్గం మరింత అభివద్ధి చెందే అవకాశం ఉందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సీనియర్ నాయకు లుగా ఉన్న సుదర్శన్‌రెడ్డి వివాదాలకు దూరంగా ఉంటూ కాంగ్రెస్‌కు విధేయుడిగా ఉన్నారు. దీంతో ఆయనకు ఈసారి మంత్రి పదవి వచ్చే అవకాశం ఉన్నట్టు ఆ పార్టీ నాయకులు భావిస్తున్నారు.

కాంగ్రెస్ అధిష్టానం సూచన మేరకు తన సొంత నియోజకవర్గాన్ని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి కేటాయించిన షబ్బీర్ అలీ సేవలను పార్టీ గుర్తించనున్నట్టు ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. గతంలో మంత్రిగా పని చేసిన షబ్బీర్‌కు సుధీర్ఘ రాజకీయ అనుభవం ఉంది. ఆయనకు కొత్తగా ఏర్పడే మంత్రివర్గంలో ఎమ్మెల్సీ కోట కింద మంత్రివర్గంలో చోటు కల్పించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

ఇక ఎల్లారెడ్డి నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన మదన్ మోహన్ రావు జిల్లాలో భారీ మెజార్టీ సాధించారు. అంతేకాకుండా రాహుల్ గాంధీతో సన్నిత సంబంధాలు ఉండడంతో ఈసారి కొత్తగా ఏర్పడే ప్రభుత్వంలో మంత్రివర్గంలో కచ్చితంగా చోటు లభిస్తుందని ఆయన అనుచరులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అభ్యర్థిగా ఎంపికలు విషయంలో మోహన్ రావుకు టికెట్ రాదని చాలామంది ప్రచారం చేసినా తనకు ఉన్నటువంటి సన్నిత సంబంధాలతో టికెట్ పొంది గెలిచి చూపించారు. అటు ఢిల్లీతో పాటు ఇటు రాష్ట్రంలో సైతం కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సన్నిహిత సంబంధాలు ఉండటం కలిసి వచ్చే అవకాశం ఉంది. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలను సైతం దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ అధిష్టానం మంత్రివర్గం కూర్పుపై ప్రధానంగా దృష్టిసారించింది.

ప్రజల కోసం పనిచేస్తా..

- ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

నవతెలంగాణ-ముధోల్

ప్రజల కోసం అనుగుణంగా పనిచేస్తానని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన బీజేపీ ఎమ్మెల్యే రామారావు పటేల్‌ను నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌తో పాటు ఆయా గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు సోమవారం భైంసా పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే రామారావు పటేల్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ముధోల్‌ను నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యేను సన్మానించిన వారిలో మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పీటీసీ లక్ష్మీ నర్సాగౌడ్, సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్, మాజీ సర్పంచ్ గంట శ్రీనివాస్, నాయకులు తాటివార్ రమేష్, దశరత్, నవీన్, అనిల్, సంగోళ్ల పోతన్న, గజానంద్ పాల్గొన్నారు.

కుభీర్ :ముధోల్ అసెంబ్లీ నియోజకవర్గం నూతన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్‌ను సోమవారం మండలంలోని పార్డి(బి), పల్సి, సోనారి, గోడాపురా, చోండి గ్రామాల్లోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు నా గెలుపుకు కృషి చేశారని అన్నారు. ప్రతి ఒక్కరికి అండగా ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుంచుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సాయినాథ్, గంగాశేఖర్, సంతోష్ రాథోడ్, శంకర్, గణపతి, పోతన్న, పోశెట్టి, చంద్రకాంత్, మాజీ ఎంపీటీసీ కనోబా, మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ప్రారంభమైన తాళ సప్తమి వేడుకలు

నవతెలంగాణ-కుభీర్

మండల కేంద్రంలోని విటలేశ్వర్ ఆలయంలో సోమవారం తాళ సప్తమి వేడుకలు ఘనంగా ప్రారంభించారు. ముందుగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విఠల్ రుక్మిణి విగ్రహాలకు ఆలయ పూజారి ప్రత్యేకపూజలు నిర్వహించి తాళ సప్తమి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు నారా పరుశురాం మాట్లాడుతూ ఈ సప్తమి వేడుకలు ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వేడుకలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దీంతో ఈ వేడుకలు వారం రోజుల పాటు కొనసాగించి, ప్రతి రోజు ఆర్యవైశ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించి, ఆలయంలో భజన కీర్తనలు ఉంటాయని అన్నారు. ఈ వేడుకలు చివరి రోజు గ్రామస్తులు అందరూ కలిసి ముగింపు కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.

నమ్మిన వారే నట్టేట ముంచారా?

- ఆర్మూర్‌లో జీవన్‌రెడ్డికి అనేక ప్రతికూలతలు

నవతెలంగాణ-మాక్లూర్

ఆయన నమ్మిన వారే జీవన్‌రెడ్డి ఓటమికి కారణమయ్యారు అంటూ ఆర్మూర్ నియోజకవర్గంలో జీవన్‌రెడ్డి ఓటమిపై చర్చలు వినిపిస్తున్నాయి. ఆర్మూర్ నియోజక వర్గంలో ఆర్మూర్, నందిపేట్, మాక్లూర్ మూడు మండలాలు ఉండేవి, వాటిలో ఆలూర్, డొంకేశ్వర్ రెండు మండలాలు కొత్తగా ఏర్పాటు చేశారు. ఈ మండలాలు ఆర్మూర్ ఎమ్మెల్యేగా జీవన్ రెడ్డి కృషితో ఏర్పడ్డాయి. పాత మూడు మండలంలో ప్రతి మండలానికి సుమారు ముగ్గురు, నాలుగురు నాయకులను మాత్రమే నమ్మి అభివృద్ధి పనులు చేశారు. ప్రభుత్వం ఏ నిధులు వచ్చిన వారితోనే పనులు చేయించే వారు. ఇతరులను దరిదాపుల్లోకి రానిచేవారు కాదని ఆరోపణలున్నాయి. దీనితో ఇతర నాయకుల్లో భేదాభిప్రాయాలు వచ్చేవి. అది ఎమ్మెల్యే దృష్టికి తీసుక వెళ్లినా ఆయన పట్టించుకునే వారు కాదని నాయకుల్లో గుసగుస లడుకునే వారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, రైతు వేదికలు, సిసి రోడ్లు, డ్రైనేజీలు ప్రభుత్వ పనులలో ఎక్కడ చూసినా వారే ఉన్నారని

వస్తే.. సుడిగాలి పర్యటన

జీవన్‌రెడ్డి ఆర్మూర్ నియోజకవర్గానికి వచ్చిన ప్రతి సారి మూడు మండలాల షెడ్యూల్ పెట్టుకొని వచ్చి సుడిగాలి పర్యటన చేసి మెరుపుతీగలాగా వెళ్లిపోయేవారు. ప్రజల సమస్యలు చెప్పితే ఇంటికి వచ్చి కలువండని అక్కడ మాట్లాడుకుందాం అని చెప్పి వెళ్ళేవారు. ఆర్మూర్‌లో ఉండకపోవడంతో ప్రజలు హైదరాబాద్ వెళ్ళాలంటే నానా తంటాలు పడాల్సిందే.

సమస్యలకు హైదరాబాద్ వెళ్ళాలి..

గ్రామాల్లో స్థానిక ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా ఎమ్మెల్యేకు విన్నవించుకో వాలంటే అర్ధరాత్రి లేచి ఇతర నాయకుల కారులో డీజిల్ పోసి ఆయనతో పాటు మరో వ్యక్తిని తీసుకొని వెళ్ళాలి. అక్కడ సమయానికి ఎమ్మెల్యే లేకపోతే మరో రోజు అక్కడే ఉండి అర్ధరాత్రి వరకు వేచి ఉండి ఎమ్మెల్యే సమయమిస్తే సమస్య చెప్పుకోవాలి. లేదా మళ్ళీ కలుస్తమంటే తిరిగి రావాల్సిందే. వెళ్లిన వ్యక్తికి సుమారు రూ. 10 వేల నుంచి రూ. 15 వేల ఖర్చు అవుతుందని చర్చించుకు నేవారు.



దళిత బందు మైనస్..

రాష్ట్ర ప్రభుత్వం దళిత బందు పథకాన్ని తీసుక వచ్చి గ్రామానికి ఒక్కరి చొప్పున రూ. 10 లక్షలు ఇవ్వడంతో మిగతా దళితుల్లో ఒక్కరే దళితుడు ఉన్నారా అని మిగతా వారికి ఎందుకు ఇవ్వడం లేదని ఆగ్రహించిన దళితులు వేరే పార్టీకి ఓట్లు వేశారు.

అందిన వారికే పథకాలు అందడం

ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు ఒక్కరికే ఎక్కువ ఇవ్వడంతో కొందరు నాయకులు, కార్యకర్తలు దూరమయ్యారు. యంత్ర లక్ష్మి ద్వారా ట్రాక్టర్, కోత మిషన్, ఒక్కరికే ఇవ్వడం, ఇది పొందిన వారికే దళిత బందు ఇవ్వడంతో వెన్నంటే ఉండి ఓట్లు ఇతరులకు వేశారని స్థానికులు అనుకుంటున్నారు.

ఆశ వాహులు బిజెపిలోకి వెళ్ళడం..

తనకు ఎంపిపి రెండున్నర సంవత్సరాలు ఇప్పిస్తానని ఇవ్వకపోవడంతో మదన్ పల్లి గొవురి ఒడ్డెన్న బిజెపి పార్టీ కండువా వేసుకున్నారు. మాజీ జడ్పీటిసి లత పీర్ సింగ్ ను ఫొన్ చేసి బెదిరించడంతో ఆయన బిజెపి తీర్థం పుచ్చుకుని జీవన్ రెడ్డి ఓటమికి కంకణం కట్టుకున్నారు. వీరు ఇరువురు ఉద్యమ సమయం నుంచి బీఅర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారు. మండలంలో ప్రతి గ్రామంలో తిరుగుతూ సర్పంచులు, ఎంపిటిసి లను, మాజీ సర్పంచులు కలిసి బిజెపి పార్టీలో చేర్పించి ప్రతి గ్రామంలో బిజెపి లీడ్ వచ్చేలా కృషి చేశారు.

స్త్రీ హింస నిర్మూలనే లక్ష్యంగా అవగాహన



అవగాహన కల్పిస్తున్న సఖి కేంద్రం, మహిళ సాధికారత కేంద్రం సిబ్బంది

నవతెలంగాణ-తలమడుగు

స్త్రీలపై జరుగులున్న హింసాలను నిర్మూలనే లక్ష్యంతో క్షేత్రస్థాయిలో ప్రచారం కల్పిస్తున్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 తేదీ వరకు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే సోమవారం దేవాపూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సఖి కేంద్రం, డీహెచ్ఈడబ్ల్యూ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. విద్యార్థులు, గ్రామ మహిళలకు హింసాలతో పాటు వారికి ఉన్న చట్టాల గురించి తెలియజేశారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, సాకేంతికత పెరుగు తున్న మహిళలు, చిన్నారులపై హింసాలు, అఘాయిత్యాలు ఆడగం లేదని సఖి కేంద్రం సెంటర్ అడ్మినిస్ట్రేటర్ సరస్వతి అన్నారు. లింగ వివక్షత లేకుండా చూడాలన్నారు. అదే విధంగా సఖి కేంద్రం ద్వారా అందించే ఐదు సేవల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది కృష్ణవేణి, కోటేశ్వర్, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీఎల్‌జీప వారోత్సవాల నేపథ్యంలో తనిఖీలు



తనిఖీలు చేపట్టిన పోలీసులు

నవతెలంగాణ-వేమనపల్లి

డిసెంబర్ 2 నుంచి 8 వరకు మావోయిస్టు పార్టీ పీపుల్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ(పీఎల్‌జీప) వారోత్సవాల సందర్భంగా సోమవారం నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చెన్నూర్ రూరల్ సీఐ విద్యాసాగర్, ఎస్సై సుబ్బారావు సోమవారం తనిఖీలు నిర్వహించారు. నీల్వాయి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఫారెస్ట్ రోడ్ గుండా ఆర్ఓపీ నిర్వహణ, గ్రామాల పరిధిలోని బ్రిడ్జ్స్, కల్వర్ట్‌లను, ఆకస్మిక తనిఖీ, ఏరియా డామినేషన్, ఫెర్రీ పాయింట్స్‌లను అనుమానిత ప్రదేశాలను తనిఖీ చేశారు. పడవల ద్వారా ప్రయాణం చేసే వారితో మాట్లాడి, వారిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెన్నూర్ రూరల్ సీఐ విద్యాసాగర్ మట్లాడుతూ యువకులు సంఘ విద్రోహ శక్తులకు సహకరించవద్దని అన్నారు. పీఎల్‌జీప వారోత్సవాల సందర్భంగా ఈ నెల 8 వరకు తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ప్రజలకు రక్షణ, భద్రత కల్పించడమే పోలీసుల ధ్యేయమన్నారు. మావోయిస్టుల ప్రలోభాలకు లొంగకుండా గ్రామాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. అదేవిధంగా మీ నివాస ప్రాంతాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించినట్లయితే స్థానిక పోలీస్‌లకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-కడెం

సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఏఎస్సై దేవ్ అన్నారు. సోమవారం మండలంలోని అంబారిపేట్ గ్రామంలో సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్సై దేవ్ మాట్లాడారు. వాహనదారులు విధిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. వాహనానికి సంబంధించిన ధృవపత్రాలు కలిగి ఉండాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని సూచించారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ ద్వారా వ్యక్తిగత సమాచారం అడిగితే చెప్పవద్దని తమ ఫోన్లకు వచ్చే ఎలాంటి ఓటీపీని అడిగినా తెలపకూడదని అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడెం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పాలజ్‌కు పాదయాత్ర

నవతెలంగాణ-కుభీర్

ముధోల్ నియోజవర్గంలో మొట్టమొదటి సారిగా బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రామారావు పటేల్ భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా సోమవారం మండలంలోని బెల్గాం గ్రామ బీజేపీ కార్యకర్తలు మండలానికి సరిహద్దులో ఉన్న మహారాష్ట్రలోని పాలజ్ గణేష్ దర్శనానికి పాదయాత్రగా వెళ్లారు. గత 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఎలాంటి పథకాలు అందకుండా కేవలం పార్టీ కార్యకర్తలకు మాత్రమే లబ్ది చేయడంతో ఈ సారి ఎట్టిపరిస్థితిలో ముధోల్ నియోజకవర్గంల ప్రతి ఒక్క కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

చెడగొట్టు వానతో తీరని నష్టం



పనుల మరమ్మతులు చేపడుతున్న విద్యుత్ సిబ్బంది

- మోపాల్, తానాకుర్దిలో కూలిన వంద కరెంట్ స్థంభాలు
- సరిచేయడానికి రాత్రింభవళ్లు కష్టపడుతున్న విద్యుత్ శాఖ ఉద్యోగులు
- పూర్థిస్తాయి సిబ్బంది లేక ఉన్న ఉద్యోగులకు ఒత్తిడి

నవతెలంగాణ-మోపాల్

మోపాల్ మండలంలో గత కొన్ని రోజులుగా కురిసిన రాళ్ల వానతో తీరని నష్టం చేకూరింది. ప్రధానంగా వ్యవసాయానికి కరెంట్ సరఫరా అందించే సుమారు 100 విద్యుత్ స్థంభాలు నేలకొరిగాయి. దీంతో వ్యవసాయానికి కరెంట్ సరఫరాలో తీవ్ర అంతరాయం నెలకొంది. అయితే విద్యుత్ శాఖ ఉద్యోగులు, సిబ్బంది వాటిని సరిచేసేందుకు నానా తంటాలు పడుతున్నారు. సిబ్బంది కొరత ఉండటంతో ఉన్న ఉద్యోగులపై తీవ్ర ఒత్తిడి పడుతోంది.

మోపాల్ మండల కేంద్రంతో పాటు, తానాకుర్దిలో గత నెల 29న చెడగొట్టు వాన పడింది. భారీ ఈదురుగాలులతో కూడిన రాళ్ల వాన పడటంతో ఈ రెండు గ్రామాల్లోని వ్యవసాయ భూముల్లోని 100 విద్యుత్ స్థంభాలు నేలకొరిగాయి. దీంతో ఐదారు ట్రాన్స్‌ఫార్మర్లకు తీరని నష్టం వాటిల్లింది. దీంతో ఇప్పటికే చాలామంది రైతులు తమ పంట పొలాల్లో వరి నారుమల్లు సిద్ధం చేసుకోవడంలో వెనుకబడ్డారు. అయితే కొందరు రైతులు మోటార్ ఇంజన్లు పెట్టి నారు పోసేందుకు ప్రయత్నిస్తున్నారు.

సిబ్బంది లేక.. ఉన్నవారికి భారం..

చెడగొట్టు వానతో నష్టపోయిన స్థంభాలను, విద్యుత్ వైర్లను, ట్రాన్స్‌ఫార్మర్లను సరిచేసేందుకు విద్యుత్‌శాఖ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎలక్ట్రిసిటీ సిబ్బంది గత రెండు మూడు రోజుల నుంచి రోజుకు 12 నుంచి 13 గంటలు కష్టపడ్డా సమస్య ఇంకా కొలిక్కి రావడం లేదు. ముఖ్యంగా ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్లో సిబ్బంది కొరత వల్ల ఏఈ, ఏడీకి తలకు మించిన భారమవుతోంది. ఏఈ బాబా శ్రీనివాస్ గత మూడు రోజుల నుంచి నిత్యం ఉదయం నుంచి సాయంత్రం వరకు అక్కడే ఉంటూ పనులు చక్కబెట్టాలని చూస్తున్నా సిబ్బంది కొరతతో తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుంది. రెండు మూడు రోజులు నుంచి రాత్రి కూడా సబ్‌స్టేషన్‌లోనే ఉండి విధులు నిర్వహిస్తున్నారు. మొన్నటి వరకు ఎలక్షన్ బిజీలో ఉన్న అధికారులు.. ఆ వడగళ్ల వాన నష్టం చేకూర్చడంతో గత నాలుగు రోజుల నుంచి నిరంతరం విశ్రాంతి లేకుండా ఎలక్ట్రిసిటీ పనులపైనే బిజీగా ఉన్నారు. మోపాల్ మండల సబ్‌స్టేషన్ పరిధి చాలా పెద్దది. కానీ కిందిస్థాయి సిబ్బంది లేక ప్రతిక్షణం ఉన్న సిబ్బందిపై అధిక భారం పడుతోంది. వారి కష్టాలను చూసి రైతులు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ శాఖలో ఖాళీలను భర్తీ చేయాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

దొరలపాలనకు స్వస్తి



మాట్లాడుతున్న పి.సుధాకర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

దొర పాలనకు స్వస్తి పలికి కాంగ్రెస్, సిపిఐ కూటమిని గెలిపించిన తెలంగాణ ప్రజలకు వందనాలు అని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయంలో సోమవారం ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు బీఆర్ఎస్ కుటుంబ పాలనను వద్దని కాంగ్రెస్, సిపిఐ కూటమికి పట్టం కట్టిన తెలంగాణ ప్రజలకు వందనాలు తెలుపుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం 6 గ్యారెంటీలను, మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ప్రతి ఒక్క హామీ నెరవేర్చాల్సి ఉన్నదని అన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ చేసిన అవినీతిపై రానున్న నూతన ముఖ్యమంత్రి సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ఈ ప్రెస్‌మీట్‌లో సిపిఐ రాష్ట్ర నాయకులు కే.భూమయ్య, సిపిఐ జిల్లా నాయకులు వై.ఓమయ్య, పి.రంజిత్, బి.రఘురాం పాల్గొన్నారు.

సమయానికి బస్సులు రాక.. విద్యార్థుల అవస్థలు..

- తహసీల్దార్ కార్యాలయం ఆవరణలోని హెూటల్ వద్ద నిరీక్షణ



బస్సు కోసం నిరీక్షిస్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని ఆదర్శ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులు సమయానికి బస్సులు రాకపోవడంతో నిరీక్షణ తప్పడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 4:30 నిమిషాలకు పాఠశాల వదిలి ముగియడంతో బస్సు కోసం వేచి ఉన్నారు. 7 గంటల వరకు బస్టాండ్‌లోని హెూటళ్ల దగ్గర, తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నిరీక్షిస్తూ కూర్చున్నారు. నిజామాబాద్ డిపోకు సంబంధించిన బస్సులను సమయ పాలన పాటించి విద్యార్థులకు ఎలాంటి అవస్థలు కలగకుండా బస్సులు నడిపించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

పదేండ్లుగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా

- ప్రజల తీర్పును గౌరవిస్తున్నా..
- మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి



నవతెలంగాణ-ఆర్మూర్

పదేండ్లుగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి తెలిపారు. శాసనసభ ఎన్నికలలో నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నట్టు వివరించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. రెండుసార్లు అవకాశం కల్పించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతు న్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా పట్టణంలోని వందపడకల ఆసుపత్రిని తీసుకొచ్చినట్టు, రెవెన్యూ డివిజన్, నూతన మండలాల ఏర్పాటు నియోజకవర్గంలోని 87 గ్రామపంచాయతీలో 16 గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని రోడ్లతో పాటు, ఆలూరు బైపాస్, వెల్మల్ బైపాస్ రోడ్లు వేసినట్టు తెలిపారు. ముఖ్యంగా యువత కోసం నియోజకవర్గంలోని ఐదువేల మందికి డ్రైవింగ్ లైసెన్సులు నాలుగు కోట్లతో ఉచితంగా ఇప్పించినట్టు తెలిపారు. నియోజకవర్గంలోని వితంతువులు, వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు 62 వేల మంది లబ్ధిదారులకు పింఛన్ల రూపంలో నెలకు రూ.12 కోట్లకు పైగా తమ ప్రభుత్వం చెల్లించినట్టు తెలిపారు. బీడీ కార్మికులకు జీవన భృతిని అందించినట్టు వివరించారు. నందిపేట్ మండలంలోని ఉమ్మెడ శివారులోని పంచగుడి వద్ద గోదావరి నదిపై బ్రిడ్జి నిర్మాణానికి 120 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసినట్టు తెలిపారు. కేసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం సుర్బిర్యాల్, నికాల్‌పూర్, మచ్చర్ల, దేగాం, ఫతేపూర్, చిక్లీ, కంఠం, చిట్టాపూర్ శివారులో ఆరు కొత్త ఎత్తిపోతల పథకాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు.

తొలి విద్యార్థి అమరుడు.. శ్రీకాంతాచారి



నివాళి అర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

తెలంగాణ ఉద్యమ తొలి విద్యార్థి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి అని తెలంగాణ విద్యార్థి పరిషత్ నాయకులు కొనియాడారు. ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో నవంబర్ 29, 2009 తన తనువును కాగడాల రగిలించి ఉద్యమానికి ఊపిరి పోశాడని, డిసెంబర్ 3 శ్రీకాంతాచారి తన తుది శ్వాస విడిచాడని తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ విద్యార్థి పరిషత్ (టిజివిపీ) ఆయనకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా టిజివిపి జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి కళ్యాణ్ రామ్ మట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో గొప్ప త్యాగధనుడు తన అత్మర్పనంతో తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసి స్వరాష్ట్ర పోరాటం తీవ్ర రూపం దాల్చేలా చేసిన శక్తి శ్రీకాంత చారి అని కొనియాడారు. ఒక విద్యార్థి సమాజం కోసం తాను చేసే ఉద్యమంలో ఎటువంటి త్యాగానికైనా వెనుకాడడని ఆయన నిరూపించారని తెలిపారు. అయితే యాధృచ్ఛికంగా జరిగిందో లేదా విధి రాతో గానీ ఆయన త్యాగాన్ని మెట్లుగా చేసుకొని గద్దెనెక్కిన ప్రభుత్వం అదే తేదీలలో కప్పకూలడాన్ని తాము స్వాగతిస్తున్నామని తెలిపారు. శ్రీకాంతాచారి తన త్యాగం తెలంగాణ ప్రాంత నిరుద్యోగ బిడ్డల జీవితాలలో వెలుగు నింపుతుందని భావించారని, కానీ అయన త్యాగాన్ని అడ్డు పెట్టుకొని తెలంగాణ నేనే తెచ్చానని ప్రగల్బాలు పలికి శ్రీకాంతాచారితో పాటు అనేక మంది ఉద్యమకారుల త్యాగాలను వాడుకొని గద్దెనెక్కిన కెసిఆర్ పూర్తిగా ఉద్యమ ఆకాంక్షలను బొంద పెట్టి నిరంకుశ పాలన సాగించాడని విమర్శించారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదాలు పక్కన పెట్టి కాంట్రాక్టుల కోసం, తన కుటుంబానికి పగలు పదవులు ఇవ్వడం కోసం, తన వర్గ ప్రజల బాగుకోసం రాష్ట్ర భవిష్యత్తుని పణంగా పెట్టాడని తెలిపారు. ఇది ఘోషించిన శ్రీకాంతాచారి ఆత్మ తిరిగి డిసెంబర్ మూడవ తేదీ రోజే బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశత్వాన్ని కాలరాసినట్టుగా తాము భావిస్తున్నామని చెప్పారు. అందుకే తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ ప్రభుత్వం దరిద్రం వదిలిందని శ్రీకాంతాచారి విగ్రహానికి పాలాభిషేకం చేసినట్టు వివరించారు. ఇకనుంచైనా నూతనంగా ఏర్పడే ప్రభుత్వం అమరుల త్యాగాలను గుర్తించుకొని వారికి సరైన గౌరవాన్ని ఇవ్వాలని అదేవిధంగా నిరుద్యోగులుగా ఉన్నటువంటి తెలంగాణ యువతకు మెండుగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో నవీన్, సాయికిరణ్, దేవేందర్, రవి కిరణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాంతాచారి వర్ధంతి నివాళి..

అఖిల భారత విశ్వకర్మ యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి వర్ధంతిని పురస్కరించుకొని హనుమాన్ జంక్షన్ వద్ద గల విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకుడు మాచర్ల ధనుంజయ్ ఆచార్య మాట్లాడుతూ.. చారి డిసెంబర్ 3 తెలంగాణ ప్రజలకు రాక్షసత్వం, నిరంకుశత్వం నుంచి మరో మారు విముక్తి కలిగిన దినమని తెలిపారు. శ్రీకాంతాచారి ప్రాణత్యాగం స్ఫూర్తితో తెలంగాణ ప్రజలు ప్రాంతీయుడైన కెసిఆర్ నుంచి స్వరాష్ట్రాన్ని కాపాడుకున్నారని తెలిపారు. మమ్ములను పట్టించుకోకుండా మా విశ్వకర్మజాతి ముద్దుబిడ్డలు ప్రొఫెసర్ జయశంకర్ సార్, శ్రీకాంతాచార్యులకు కనీస గౌరవం, మర్యాదలు ఇవ్వలేదన్నారు. శ్రీకాంతాచారి కుటుంబాన్ని కూడా అధికార బలంతో అలచివేసే ప్రయత్నం చేశారని అందుకు తగ్గట్టుగానే శ్రీకాంతాచారి మళ్లీ డిసెంబర్ 3న ఎన్నికల రూపంలో సరైన బుద్ధి చెప్పాడని తెలిపారు. కార్యక్రమంలో బత్తిని ప్రదీప్, ఆచార్య కోటగిరి సంతోష్, సాయి కిరణ్, నవీన్, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమే



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్

ప్రజాస్వామ్యంలో గెలుపోట ములు సహజమేనని బోధన్ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు రవీందర్ యాదవ్, ఏఎంసీ చైర్మెన్ వీఆర్ దేశాయ్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ నివాసంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికలలో షకీల్ ఆమేర్ గెలుపుకై సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో షకీల్ ఆమేర్ అత్యల్ప మెజారిటీతో ఓడిపోయారని అయినా నిరుత్సాహపడకుండా జనంలో ఉంటామన్నారు. ఈ ఓటమికి కారణాలు విశ్లేషించుకుని భవిష్యత్తులో జరిగే స్థానిక ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్ గంగారాం, కౌన్సిలర్ ధూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై ధాన్యం ఆరబోత

- వాహనదారులకు ఇబ్బందులు
- చోటుచేసుకుంటున్న ప్రమాదాలు

నవతెలంగాణ-ఆర్మూర్

ఆర్మూర్ డివిజన్‌లోని వివిధ మండలాలలోని గ్రామాలలో ప్రధాన రోడ్లపై ప్రమాదాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. రైతులు తాము పండించిన ధాన్యాన్ని ఆరబెట్టేందుకు కల్లాలు లేకపోవడంతో రోడ్లను ఆశ్రయిస్తున్నారు. దీంతో రోడ్డుపై వెళ్లే వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. పగటి వేలల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని రాత్రివేళల్లో తొలగించక పోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

రోడ్లపై ధాన్యం రాసులుగా ఏర్పాటు చేసి అడ్డంగా రాళ్లు పెట్టడంతో ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి గాయాలపాలవుతున్నారు. తద్వారా పలువురు మృతిచెందిన ఘటనలు సైతం ఉన్నాయి. రోడ్లపైనే ధాన్యాన్ని పోయడంతో పెద్ద పెద్ద వాహనాలు అతివేగంగా ఎదురెదురుగా రావడం రోడ్డు మరో వాహనం వెళ్లకుండా ఉండడంతో ద్విచక్ర వాహనదారులు భయంభయంతో ప్రయాణం చేస్తున్నారు. ప్రమాదాలు జరిగినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. పోలీస్ అధికారులు మాత్రం ముందస్తు జాగ్రత్తలు తెలుపుతున్నారు. జిల్లాలోని కమ్మర్‌పల్లి నుంచి వచ్చే దారిలో మోర్తాడ్ రాహదారిపై రద్దీ ఎక్కువగా ఉండి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

డివిజన్‌లోని..

మండలంలోని గోవింద్‌పేట్ గ్రామానికి చెందిన గంగాధర్ అనే వ్యక్తి రోడ్డుపై ఉన్న ధాన్యంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి గత కొన్ని సంవత్సరాల క్రింద తీవ్ర గాయాలపాలయ్యారు. నందిపేట్ మండలం సిహెచ్ కొండూరుకు చెందిన దీపక్, ఉమ్మెడకు చెందిన స్వర్ణ రాజు ద్విచక్రవాహనంపై వెళుతూ పలుగుట్ట సమీపంలోని రోడ్డుపై ఆరబెట్టిన ధాన్యం కుప్పలను ఢీకొని చనిపోయారు. ఈ ఘటన 2019 సంవత్సరంలో జరిగింది. అలాగే జక్రాన్‌పల్లి మండలంలోని మనోహరాబాద్ రోడ్డు వద్ద తుమ్మల రాజేందర్ అనే వ్యక్తి రోడ్డుపై నిల్వ చేసిన ధాన్యం కుప్పలు ఢీకొని చనిపోయాడు. వేల్పూర్ మండలంలోని సాయిపేట వద్ద జరిగిన ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి నుంచి గోవింద్‌పేట్ ద్వారా భీంగల్ వరకు వెళ్లే రోడ్డుపై ధ్యానం కుప్పలు సింగల్ రోడ్డు ఉండడం ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గత మూడు రోజుల కింద జక్రాన్‌పల్లి మండలంలోని మునిపల్లి వద్ద ధాన్యం కుప్పను ఢీకొని రామచంద్రపల్లి గ్రామానికి చెందిన నరేష్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో జిల్లా కేంద్రంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి ధాన్యం ఆరబోసిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు.



ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలి..

కల్లాలు కట్టుకున్న రైతులు కూడా రోడ్లను ఆశ్రయిస్తున్నారు. పంట పొలాలు లోపలికి ఉండడంతో ధాన్యం బస్తాలను తీసుకెళ్లడానికి ఇబ్బందిగా మారుతుందన్న ఉద్దేశంతో కల్లాలను కాదని రోడ్లపైనే ఆరబోస్తున్నారు. ఎండిన ధాన్యాన్ని రోడ్లపైనే విక్రయిస్తున్నారు. కోసిన పంటలను ఎండబెట్టేందుకు రైతులు పోటీపడి మరి రోడ్లను అశ్రయిస్తున్నారు. వడ్ల కుప్పలతో ఏర్పడుతున్న ప్రమాదాల నివారణకు వాహనాల రాకపోకలకు ఇబ్బందులను తీర్చేందుకు కల్లాల నిర్మాణమే ఏకైక మార్గంగా గత ప్రభుత్వం చేపట్టిన నిర్మాణాలు అంతంతమాత్రంగానే ఉన్నవి. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు జిల్లా యంత్రాంగం కదలాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కాంగ్రెస్ గెలుపు పట్ల

ఇజ్రాయిల్‌లో సంబురాలు

నవతెలంగాణ-నిజామాబాద్

తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లు సాధించడంతో హర్షం వ్యక్తం చేస్తూ ఇజ్రాయిల్ కాంగ్రెస్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా సంబురాలు చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో ఇజ్రాయిల్ తెలంగాణ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దూడ రవి, తిరుపతిగౌడ్, బాణాల గంగన్న, మహేందర్‌గౌడ్, రవిగౌడ్, సతీష్, రాజు, గంగాధర్, అశోక్, రాజేష్ పాల్గొన్నారు.



డెంగ్యూ నివారణకు చర్యలు

- దోమల మందు పిచికారీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండల కేంద్రంలోని తిర్మన్‌పల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సోమవారం డెంగ్యూ వ్యాధిపై నివారణ చర్యలు చేపట్టారు. గ్రామంలోని ఇంటింటికి తిరిగి డెంగువ్యాధికి కారకమైన దోమల నివారణ మందును పిచికారీ చేశారు. గ్రామపంచాయతీ సిబ్బంది అధ్వర్యంలో పిచికారీ చేయించినట్టు ఇందల్‌వాయి మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డెంగ్యూ వ్యాధి నివారణకు తీసుకోవలసి న చర్యలను ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ ఇంట్లో గల పూల తొట్టిలు, కొబ్బరి చిప్పలు, వాడేసిన కూలర్లు, ఇతర పాత డబ్బాలలో నిలిచి ఉన్న నీటిని తొలగించాలని సూచించారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా అందరూ నీటిని తొలగించి శుభ్రపరుచుకోవాల ని లేనిచో ఆ నీటి నిల్వగల ప్రాంతాలలో దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, చికూన్ గున్యా, మలేరియా వంటి తీవ్రమైన దోమకాటు వ్యాధులు వస్తాయని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త వెంకట్‌రెడ్డి, ఆశా కార్యకర్త బండ ప్రమీల గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో ఇక అవినీతికి చోటులేదు

- విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

అవినీతి చేసిన రోజు నా మరణం ఉన్నట్టేనని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా 29,323 ఓట్ల మెజార్టీతో గెలిచిన పైడి రాకేష్ రెడ్డి సోమవారం పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. వందలాది మంది యువకులు ద్విచక్ర వాహనాలు, కార్లలో వచ్చారు. మార్గమధ్యలో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. పెర్కిట్ చౌరస్తాలో రాకేష్‌రెడ్డికి అభిమానులు గజమాలను వేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడుతూ.. అవినీతిపరులకు చోటులేదని తెలిపారు. ఎమ్మెల్యేగా ఎక్కడ లేని అవినీతి ఇక్కడ జరిగిందని వివరించారు. జీవన్‌రెడ్డి చేసిన అవినీతికి సామాన్య ప్రజలు భయంలో బతికారని, తాను ఎమ్మెల్యేగా ఒక్క అవినీతి చేయనని తన పుట్టినరోజున చెప్పినట్లు గుర్తుచేశారు. జర్నలిస్టులు భయం లేకుండా నిజాన్ని నిర్భయంగా రాయండి.. ఎల్లవేళలా సహకరించండి అని కోరారు. ఆర్మూర్‌లో గంజాయి లేకుండా పోలీసులు చూడాలని, అక్రమ కేసులు పెట్టకుండా ఉండాలన్నారు. రౌడీలు కూడా ఒళ్ళు దగ్గర పెట్టుకొని ఉండాలని వివరించారు. ప్రతి పార్టీ వారు స్వేచ్ఛగా నియోజకవర్గంలో తిరుగుతూ సమస్యలపై నిలదీయాలని సూచించారు. ప్రజలకు మేలు చేయడంలో అందరూ సహకరించాలని కోరారు. 86 పల్లెలో ఉన్న ప్రతి ఒక్కరూ తన వారు అని, ఇకపై పార్టీలకు అతీతంగా సేవ చేస్తానని వివరించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి నెలరోజుల్లో ఆర్టీసి బకాయిలు చెల్లించాలని, లేకుంటే డిపో ఖాళీ చేయాలని చెప్పారు. ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తానని అన్నారు. కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

పైడి గెలుపుతో భారీ ర్యాలీ..

బిజెపి నియోజకవర్గ అభ్యర్థిగా పైడి రాకేష్ రెడ్డి గెలుపొందడంతో ఆదివారం విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మాణిక్‌బండార్ నుండి మొదలైన ర్యాలీ రహదారి ద్వారా అంకాపూర్ వరకు కొనసాగింది. ఆయన స్వగ్రామం అయిన అంకాపూర్‌లో, పట్టణంతో పాటు మున్సిపల్ పరిధిలోని పెర్కిట్, మామిడిపల్లిలో నాయకులు ఉత్సాహంగా పాల్గొని సంబరాలు నిర్వహించారు.

ఘనంగా భీమన్న ఉత్సవాలు



భీమన్న ఉత్సవాలను నిర్వహిస్తున్న సంఘం సభ్యులు

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలో సోమవారం ఉదయం ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం ఆధ్వ ర్యంలో భీమన్న ఉత్సవాలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భీమన్న దేవుడిని ఊరేగించారు. దాదాపు 300 మందికి పైగా భక్తులు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం అన్నదాన కార్యక్రమం చేపట్టనున్నట్లు స్థానిక సంఘం పెద్దలు తెలిపారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకపోడు సంఘం పెద్దలు కంచు సతీష్, వేంపల్లి గణేష్, కంచు మోహన్, లింగం, కంచు విజయ్, మగ్గిడి రాజేందర్, వేంపల్లి ప్రతాప్, నాని, శ్రావణ్, ముత్యం పాల్గొన్నారు.

అధికారంలో ఉంది మేమే

- నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటా
- ముత్యాల సునీల్ కుమార్‌రెడ్డి



మాట్లాడుతున్న సునీల్ కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-ముప్కాల్

నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్‌రెడ్డి తెలిపారు. అధికారంలో ఉంది కాంగ్రెస్ పార్టీ అని ఎవరూ అధైర్యపడ వద్దని చెప్పారు. మండల కేంద్రంలోని 'బైపాస్ రోడ్డు' వద్ద గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్‌రెడ్డి ఆధ్వ ర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల్కొండ నియోజకవర్గ ప్రజలకు ముందుగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. స్వల్ప ఓట్ల తేడాతో ఓడినప్పటికి నైతిక విజయం మనదే అన్నారు. నేను ఓడిన నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, బాల్కొ ండ నియోజకవర్గ ప్రజలకు కావాల్సిన అభివృద్ధి పనులు చేపడతానని అన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కోసం సేవలందించిన చెంగల్, మెండోరా గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఇంటిపై బీఆర్ఎస్ నాయకులు నైతిక దాడులకు పాల్పడంపై మండిపడ్డారు. విలేకరుల సమావేశం ముగిసి న అనంతరం మండలంలోని రెంజర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సంజీవ్ కు ఇటీవల గుండెపోటు రావ డంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యం రెడ్డి, కిసాన్ ఖేత్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బద్దం సాగర్ రెడ్డి, ముస్కు ముత్యెన్న, జక్క రాజేశ్వర్, ఏలేటి విజయ్, మల్లారెడ్డి, సాజిత్, పోల ప్రవీణ్, సందీప్, రాజ్‌కుమార్, ఏట్టం మహేష్, రవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంగళ్‌పహాడ్‌లో

కాంగ్రెస్ నాయకుల సంబరాలు



మంగళ్‌పహాడ్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని మంగళ్‌పహాడ్ కుర్నపల్లి, తానాకలాన్, తదితర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీకి చెందిన పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి సమీప అభ్యర్థిపై గెలుపొందడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ గ్రామాలలో టపాసులు పేలుస్తూ బ్యాండ్ మేళాలతో ప్రధాన వీధులలో కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ.. పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి మంగళ్‌ప హాడ్ గ్రామానికి ఉమ్మడి రాష్ట్రంలో ఆయన భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో తమ గ్రామానికి విద్యుత్ ఉపకేం ద్రం, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణం, సిండికేట్ బ్యాంక్ (కెనరా బ్యాంక్) ఏర్పాటు చేశారన్నారు. అలాగే ఇందిరమ్మ కాల నీ పేరు పెట్టి నిరుపేదల కోసం వ్యవసాయ భూమిని ప్రభుత్వంచే కొనుగోలు చేయించి నిరుపేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించారని గ్రామస్తులు తెలిపారు. అలాగే గ్రామంలో అనేక నిరుపేదలకు అన్ని వర్గాల ప్రజలకు ఆయన మంత్రిగా ఉన్న హయంలో సంక్షేమ ఫలాలను అందించారని కాంగ్రెస్ పార్టీ నాయ కులు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కుంట శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చేపూర్ గంగా ధర్‌గౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యురాలు బుడ్డ విజయలక్ష్మి పోశెట్టి, నాయకులు తాటి సంతోష్ గౌడ్, రంజిత్ గౌడ్, బూరెడి జయరాం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు టీయూలో

మొబైల్ సైన్స్ ఎగ్జిబిషన్

- జన్యు శాస్త్రంలో మార్పులు.. ఆరోగ్య రంగంపై ప్రభావంపై సమావేశం



బ్రోచర్‌ను విడుదల చేస్తున్న యాదగిరి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో మంగళవా రం బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో జన్యు శాస్త్రంలో మార్పులు ఆరోగ్యంపై ప్రభా వం అనే అంశంపై మొబైల్ సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నట్లు సమన్వయకర్త డాక్టర్ ప్రవీణ్ మామిడాల పేర్కొన్నారు. విశ్వేశ్వరయ్య ఇండస్ట్రి యల్ టెక్నాలజీ మ్యూజియం బెంగళూరు, సీసీ ఎంబి హైదరాబాద్ శాస్త్రవేత్తల సహకారంతో వర్క్ షాపు కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రా ర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.యాదగిరి బ్రోచర్‌ను సోమవారం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ యూనివర్సి టీ పరిధిలోని అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల తో పాటు, ఇంటర్మీడియట్, తొమ్మి పదవ తరగతి విద్యార్థులకు అవగాహన తరగతులు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ హాజరై జన్యు శాస్త్రంలో జరిగే అత్యాధు నిక మార్పులను అవగాహన చేసుకుని భవిష్య త్తులో యువ శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూ చించారు. ఈ అవగాహన తరగతులలో జన్యు శాస్త్రం మానవ జీవన ప్రమాణ స్థాయిని ఏ విధంగా ప్రభావితం చేస్తుందో మానవ మనుగ డకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సమ గ్రంగా అవగాహన కల్పిస్తారని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బయోటెక్నాలజీ డిపార్ట్మెంట్‌కు చెందిన డాక్టర్ కిరణ్మి, డాక్టర్ జవేరియా, డాక్టర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరం లోని ఆరో పోలీస్ స్టేషన్ పరిధిలో మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యమైనట్లు ఆరో పోలీస్ స్టేషన్ ఎస్సై తెలిపారు. అర్సపల్లి ఆటోనగర్‌లో తన ఇంటి నుంచి మతిస్థిమితం లేక వెళ్లి తిరిగిరాలేదు. దీంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఆరో టౌన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కావున ఈ వ్యక్తి కనపడితే ఆరో టౌన్‌కి సమాచారం అందించాలని ఎస్ఐ తెలిపారు.

కాంగ్రెస్ విజయం.. లండన్‌లో సంబరాలు..



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ఘన విజయం సాధించడంతో పాటు తెలంగా ణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రావడంతో లండన్‌లో ఎన్ఆర్ఐ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఇందల్‌వాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చింతల పల్లి కళ్యాణ్‌రెడ్డి అధ్వర్యం లో సోమవారం ఘనంగా సంబరాలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా కళ్యాణ్‌రెడ్డి మాట్లా డుతూ.. రాష్ట్రంలో గడీల పాలనకు ప్రజలు ముగింపు పలికారని, రాష్ట్రంలో ఆరు గ్యారం టీలు 100 రోజుల్లో అమలు చేసి ప్రజా పాలన కొనసాగిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను ఖచ్చితంగా అమ లు చేసి తీరుతుందనే ఆశాభావం వ్యక్తం చేశా రు. ఈ ఫలితాలు ఇతరులకు కనువిప్పు కలిగే లా ప్రజలు దిమ్మ తిరిగే తీర్పు ఇచ్చారని ఆయ న అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని కళ్యా ణ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గంప వేణుగోపాల్ పాల్గొని మాట్లాడా రు. కార్యక్రమంలో శ్రీధర్, నీల, కమలాకర్, రాకేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటా

- కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి వినయ్‌కుమార్ రెడ్డి



నవతెలంగాణ-ఆర్మూర్

నియోజకవర్గ ప్రజలు, నాయకులు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఎవరూ అధైర్య పడవద్దని కాంగ్రెస్ పార్టీ నాయకులు పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో తనకు ఓటు వేసిన అభిమానులకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. అలాగే ఆర్మూర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన బీజేపి అభ్యర్థి పైడి రాకేశ్‌రెడ్డికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయినా.. నైతికంగా మనమే గెలిచామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మన ప్రభుత్వం ఉందని, కావున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అధైర్య పడవద్దని వివరించారు. నియోజకవర్గ ప్రజలకు దగ్గరుండి పనిచేయాల్సిన బాధ్యత మనదేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, నియోజకవర్గంలోని ప్రతి అభివృద్ధి పనులకు నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని చెప్పారు. ఆర్మూర్ నియోజవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటానని వెల్లడించారు. ప్రజలు అధైర్యపడవద్దని కోరారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎల్లవేళలా నన్ను సంప్రదించవచ్చునని తెలిపారు.

అన్నీ అభివృద్ధి పనులు చేశా..

- సహకరించిన ప్రజలకు ధన్యవాదాలు
- నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా



నవతెలంగాణ-కంఠేశ్వర్

తొమ్మిదిన్నరేండ్ల కాలం లో అన్నీ అభివృద్ధి పనులు చేశానని, అందుకు సహకరిం చిన ప్రజలకు ధన్యవాదాలు అని నిజామా బాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా అన్నారు. తనకు రెం డుసార్లు అవకాశం ఇచ్చినం దుకు నగ రాన్ని తనవంతు గా అభివృద్ధి చేశానని వివరిం చారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో ప్రజలకు అవసరమైన అన్ని అభివృద్ధి పనులు మీ సహకారంతో చేయగలిగానని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయనిర్ణేతలు, మీ తీర్పుని ఏకీభవిస్తూ నిజామాబాద్ నగర ప్రజల కోసమే నా జీవితం అంకితం చేస్తున్నానని స్పష్టం చేశారు.

నవతెలంగాణ

సేవ, సానుభూతితో గెలుపు

- ధన్‌పాల్‌కే పట్టం కట్టిన అర్బన్ ప్రజలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా గెలుపొందిన ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తాకు నిజామాబాద్ అర్బన్ ప్రజలు పట్టం కట్టడానికి ఆయన చేసిన సేవా కార్యక్రమాలే నిదర్శనమని ప్రజల్లో అభిప్రాయం వ్యక్తమవుతోంది. 2018 ఎన్నికలలో బిజెపి నుండి టికెట్ ఆశించినా రాకపోవడంతో, అప్పటి నుంచి అర్బన్ ప్రజలు సానుభూతి వ్యక్తం చేశారు. దాంతో 2023 ఎన్నికలలో ధన్‌పాల్ సూర్యనారాయణకు ప్రజలు పట్టం కట్టారు.

నిజామాబాద్ అర్బన్ ప్రజలకు నిరుపేద కుటుంబాలలో పెళ్లి కార్యక్రమానికి, చదువుకోడానికైనా, కర్మ కార్యక్రమాలకైనా ఆయన ఇంటి తలుపులు తట్టగానే ఆయనకు తోచినంత ఆర్థిక సహాయం అందించారు. తన ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఏ ఆపద వచ్చినా మీ వెంటే ఉంటానని ప్రజలకు ధీమానిచ్చారు. అందులో భాగంగానే ఆయన గెలుపునకు ప్రజలు పట్టం కట్టారు.

కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పోచారం, వేముల



కేసీఆర్‌తో పోచారం శ్రీనివాస్‌రెడ్డి, వేముల

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బాల్కొండ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా 3వ సారి విజయం సాధించిన అనంతరం సోమవారం సాయంత్రం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

18వ మాలాధారణ సందర్భంగా పడిపూజలు

నవతెలంగాణ-ఆర్మూర్

18వ మాలాధారణ సందర్భంగా వేల్పూర్ మండలంలోని అంక్సాపూర్ పాదరస లింగం దత్తాశ్రమం యందు ఏనుగు చిన్నారెడ్డి గురు స్వామి మహా పడిపూజ, భిక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు సోమవారం అయ్యప్ప సేవా సమితి అంక్సాపూర్ వారు ఒక ప్రకటనలో తెలిపారు. రేపు బుధవారం గురుస్వామి బల్వపల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

ఈనెల 13న సుర్బిర్యాల్ గ్రామంలో...

మండలంలోని సుర్బిర్యాల్ గ్రామంలో ఈనెల 13వ తేదీ మంచిర్యాల రమేష్ గురుస్వామి 18వ మాల ధారణ సందర్భంగా మహా పడిపూజ, భిక్ష నిర్వహిస్తున్నట్టు గురుస్వామి నాగేష్ శర్మ, సర్పంచ్ సట్లపల్లి సవిత గణేష్ లు తెలిపారు.

ప్రజల్లో మార్పు తీసుకురాగలిగాం

- బహుజనుల ఆలోచన శక్తి పెంచాం
- బిఎల్ఎఫ్ అభ్యర్థి సిరిగద సిద్దిరాములు

నవతెలంగాణ-కామారెడ్డి

తాను ఎన్నికల్లో ఓడిపోలేదని గెలిచినట్లేనని కామారెడ్డి నియోజకవర్గ బిఎల్ఎఫ్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన సిరిగాద సిద్ధరాములు అన్నారు. సోమవారం బిఎల్ఎఫ్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గెలిచిన తర్వాత ఇది చేస్తాం అది చేస్తామంటే నమ్మి ఓట్లు వేసే వారిని, తము, తమ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఏ పార్టీ ఏ పథకం ఎలా ప్రవేశపెట్టింది ఎలా అమలు చేసిందని విషయాలు పై స్పష్టంగా అవగాహన చేయాలన్నారు. ప్రజల్లో మార్పు వచ్చిందన్నారు.

భూపతిరెడ్డి గెలుపులో మండవ 'కీ రోల్'



నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి గెలుపులో మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, ఇతర నాయకులు "కీ రోల్" పోషించారనే చర్చ తెరపైకి వచ్చింది. గడపగడపకు కాంగ్రెస్ భూపతిరెడ్డి అనే కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నాగేష్‌రెడ్డి, డాక్టర్ భూపతిరెడ్డి వేరువేరుగా మండలాలలోని ఆయా గ్రామాలలో గడపగడపకు వెళ్లి ముందస్తుగానే ప్రచారం నిర్వహించారు. టికెట్లు కేటాయించే సమయానికి అన్ని గ్రామాలను వీరు చుట్టుముట్టారు. అంతిమంగా ఇద్దరినీ కాకుండా బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ ఇంకా మూడేళ్ల ఎమ్మెల్సీ పదవి ఉండగానే 2018లో కాంగ్రెస్ టికెట్‌పై ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసిన భూపతిరెడ్డి ఓటమిపాలయ్యారు. ఆనాటి నుంచి మళ్లీ వచ్చే ఎన్నికల వరకు కాంగ్రెస్‌లోనే ఉంటూ తనకంటూ ఒక స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. ఎన్నికల సమయంలో టికెట్ కేటాయించిన తర్వాత జక్రాన్‌పల్లి, ఇందల్వాయి, డిచ్‌పల్లి, ధర్పల్లి, సిరికొండతో పాటు ఇతర మండలాలకు చెందిన నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇది డాక్టర్ భూపతిరెడ్డికి అదనపు బలం చేకూరింది. ప్రచార పర్వంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేష్‌రెడ్డి భూపతిరెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. అసలైన సమయంలో బడా నాయకులు ప్రచారంలో పాల్గొనకుండానే ఆయా సంఘాల నాయకులు, కుల సంఘాలను వేర్వేరుగా కలుస్తూ మద్దతు కూడగట్టడంలో సఫలీకృతం అయ్యారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొద్దిరోజుల్లోనే 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, రాజకీయ అనుభవమున్న మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, ఒలింపిక్ జిల్లా మాజీ అధ్యక్షులు గడీల రాములు, మాజీ ఐడిసిఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయరెడ్డి, మాజీ ఎంపీపీ, ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇమ్మడి గోపి, సహకార సొసైటీ చైర్మన్ తారాచంద్ నాయక్, చింతల కిషన్, డిసిసిబి డైరెక్టర్ కోరట్‌పల్లి అనంద్, సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్లు, ఎంపిటిసిలతో పాటు అనేక మంది నాయకులు ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణంలో అందరి అంచనాలను అందకుండా బోధన్‌లో కాంగ్రెస్ ప్రచారంలో పాల్గొనడానికి వచ్చిన రాహుల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన నాటి నుంచి అటు బోధన్, ఇటు నిజామాబాద్ రూరల్‌లో తనకున్న పరిచయాలు సంబంధాలతో ఫోన్లో సంప్రదిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భూపతిరెడ్డి గెలుపునకు ప్రత్యేక కృషి చేసినట్లు పలువురు పేర్కొంటున్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ సొంత మండలం సిరికొండతో పాటు మోపాల్‌లో ఆశించిన స్థాయి కంటే ఎక్కువ సంఖ్యలో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు లభించింది. దీంతో 23 వేల పైచిలుకు ఓట్లతో డాక్టర్ భూపతిరెడ్డి విజయ దుందుభి మోగించారు. ఇదే కాకుండా ధర్పల్లిలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి భారీ బహిరంగ సభ కూడా భూపతిరెడ్డికి ఎంతగానో తోడ్పడిందని పలువురు పేర్కొంటున్నారు. ఇదే కాకుండా ప్రభుత్వంపై ఇతరత్రా కారణాలతో బీఆర్ఎస్‌కు కాకుండా కాంగ్రెస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ఇస్తూ భారీగానే ఓటు వేసినట్లు ఓటింగ్ శాతాన్ని చూస్తే అర్థమవుతుంది. నియోజకవర్గంలో కాంగ్రెస్ ఓటు బ్యాంకు లేకున్నా ఈసారి జరిగిన ఎన్నికల్లో భారీ విజయం సాధించడంతో కాంగ్రెస్‌లో నూతన ఉత్సాహం ఉరకలేస్తుంది.

వ్యతిరేకతే ముంచింది..



నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి మంచిప్ప రిజర్వాయర్ కింద మోపాల్ మండలంలో ప్రజల నుంచి పూర్తి వ్యతిరేకత నెలకొంది. ఊర్లకు ఊర్లే పోతాయని తెలిసి ఆ మండలంలో బీఆర్ఎస్ వ్యతిరేకతను కూడగట్టుకుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన ప్రభుత్వ ఉద్యోగస్తుల వ్యతిరేకత, బీఆర్ఎస్ కుటుంబ పాలన సైతం కొంపముంచింది. అలాగే బిజెపి నుండి పోటీ చేసిన యువ అభ్యర్థి దినేష్ కులచారి కూడా గట్టి పోటీని ఇవ్వడంతో బిఆర్ఎస్ పార్టీకున్న వ్యతిరేకత ఓట్లన్నీ దినేష్ కులచారి చీల్చుకోవడంతో ఓటమికి ప్రధాన కారణమైందని చెప్పొచ్చు.

అలాగే బాజిరెడ్డి గోవర్ధన్ మండల స్థాయిలో ఉన్న నాయకులకు గుర్తిస్తూనే వారు చెప్పిన వారికి కాకుండా ప్రజలు ఎవరు వచ్చినా సహాయం చేయడానికి ముందుండేవాడు. దీంతో ఆ పార్టీ నాయకులు 'ఎవరు పోతే వారికి.. నా ప్రమేయం లేకుండా అందరికీ పని చేసి పెడితే మరి నేను మండల స్థాయిలో నాయకుడిగా ఉండి ఎందుకు. నాకెందుకు గౌరవం ఇవ్వడం లేదు'. అనే అభిప్రాయం కూడా నాయకుల్లో వ్యక్తమైంది. దీంతో ఆ పార్టీలో లుకలుకలు మొదలయ్యాయి. ఇవే బాజిరెడ్డి గోవర్ధన్ ఓటమికి కారణాలని చెప్పవచ్చు.

ఆరు గ్యారెంటీల

నమ్మకమే గెలిపించింది

- సుదర్శన్ రెడ్డి పనిచేసిన అభివృద్ధి కారణం
- మాజీ మంత్రిపై ఆరోపణలు పట్టించుకోని జనం

నవతెలంగాణ-బోధన్



అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీల మేనిఫెస్టో, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి పనితీరు, ఇవన్ని కలిసి బోధన్‌లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కారణమయ్యాయి. నిఖార్సుగా, ముక్కుసూటితనంతో మాట్లాడే తత్వం సుదర్శన్‌రెడ్డికి అలవాటు. ఏ నాయకుడు, కార్యకర్త హద్దుమీరి ప్రవర్తించినా ఆయన సహించరు. హుందాగా, క్రమశిక్షణతో మెలగాలని ఆయన తన అనుచరులకు చెప్తుంటారు. ప్రజలకు నీతివంతమైన పాలన అందించడంలో ఆయన సఫలమయ్యారు. అదే నేడు ఆయన గెలుపునకు కారణమయిందంటున్నారునా పార్టీ నాయకులు. సాదాసీదాగా వ్యవహరించే ఆయన ప్రజా సమస్యల పరిష్కారంలో తక్షణమే ఆయన స్పందిస్తారనే పేరుంది. ఈ ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత, బీఆర్ఎస్ పార్టీ నాయకుల తీరుపై ఉన్న వ్యతిరేకత కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదమైంది. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం, కనీసం నిరుపేదలకు రేషన్ కార్డుల మంజూరి లేకపోవడం, అందులో మార్పులు, చేర్పులు లేక ఎందరో నిరుపేదలు నష్టపోయారు. అలాగే ఉద్యోగుల సమస్యలు, డిమాండ్ల పరిష్కారంలో కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం, స్థానిక ఎమ్మెల్యే ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చకపోవడం లాంటిపై ప్రజల్లో అసహనానికి కారణమవడంతో ఈ ఎన్నికల్లో సుదర్శన్‌రెడ్డికి ప్రజలు గెలిపించారు. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడనుండడంతో నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

24 గంటలూ అందుబాటులో ఉంటా..

- ప్రజల ఆశీర్వాదంతోనే గెలుపు
- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



ధన్‌పాల్‌కు సన్మానం

తనను గెలిపించిన ప్రజల కోసం 24 గంటలూ అందుబాటులో ఉండి పనిచేస్తానని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ప్రజల ఆశీర్వాదంతోనే తన గెలుపు సాధ్యమైందని వివరించారు. నిజామాబాద్ అర్బన్‌లో తనను భారీ మెజారిటీతో గెలిపించిన ఇందూర్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బస్వ లక్ష్మి నరసయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. అధికార పార్టీ, కాంగ్రెస్ ఎన్ని ఆటంకాలు సృష్టించినా ఇందూర్ గడ్డ బీజేపీ అడ్డా అని ప్రజలు నిరూపించారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసి.. నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. రోడ్లు, డ్రైనేజీ, ఆసుపత్రులు.. నగరంలోని ప్రధాన సమస్యలపై దృష్టి సారిస్తానన్నారు. కేంద్రంలో మూడో సారి మోడీ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో నాయకులను ఒప్పించి.. అధిక నిధులను తీసుకువచ్చి అర్బన్ నియోజకవర్గాన్ని అభివృద్ది చేస్తానన్నారు. అర్బన్‌లో ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ప్రజల చిరాకాల కాంక్ష అయిన సొంతింటి కలను నెరవేరుస్తానన్నారు. ఇల్లు లేని నిరుపేద మహిళలకు ఇల్లు ఇస్తానన్నారు. ప్రతి 6 నెలలకు ఒకసారి యువత, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా జాబ్‌మేళా కార్యక్రమాన్ని చేపడుతానని వివరించారు. ఈ విజయం బీజేపీ జిల్లా అధ్యక్షుడు నుంచి కిందిస్థాయి కార్యకర్తల, ప్రతి నాయకుడి విజయమేనని అందరి కృషితో గెలుపు సాధ్యమైందన్నారు. తన విజయానికి సహకరించిన అర్బన్ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలాం రాజు, ఎర్రం సుధీర్, రోషన్, మధు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టింపులేని దోరణే.. ఓటమికి కారణం?

● ఓటమికి గల కారణాల అన్వేషణలో బీఆర్ఎస్

నవతెలంగాణ-సదాశివనగర్

ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజల సురేందర్ ఓటమికి పట్టింపులేని దోరణే కారణమని పలువురు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన అణుచరల నమ్మకమే ఓటమికి దారి తీసింది. ప్రధాన అణుచరులు స్థానిక నాయకులు వారే ఎమ్మెల్యేలాగా మండలాల్లో వ్యవహరిస్తూ.. ప్రజలను పట్టించుకోకుండా ఉప్పొంగి పోయారు. తాయిలాలు ప్రజల వద్దకు చేరలేదు. అందులో కొందరు సర్పంచ్‌ల ఎన్నికల కోసం మద్యం దాచుకున్నట్లు ఆరోపించారు. సదాశివనగర్ మండలం లోని పలుగ్రామల్లో మద్యం, డబ్బులు పంపిణీ జరిగింది. అయితే బీఆర్ఎస్ తాయిలాలు చేర్చాల్సిన వారికి చేర్చలేనట్టు వినికిడి. క్షేత్రస్థాయిలో సైతం బీఆర్ఎస్ నాయకులు ప్రచారం అంతంత మాత్రమే చేసినట్టు భోగట్ట. గెలుపు తమదే అనే అతివిశ్వాసం కొంపముంచింది. సంక్షేమ పథకాల అమల్లో సైతం అందరిని కలుపుకొని పోలేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా దళితబంధు ఓటమికి కారణంగా భావిస్తున్నారు. కొందరికే విలువ ఇవ్వడం మరికొందరిని పట్టించుకోలేదని, కనీసం బుజ్జగింపు చర్యలు సైతం చేపట్టలేకపోవడంతో కారణంగా భావిస్తున్నారు. సమస్య కోసం ఎమ్మెల్యేకు ఫోన్ చేస్తే అందుబాటులోకి రాకపోవడం సైతం తీవ్ర వ్యతిరేకతకు దారితీసింది. ఏదైనా సమస్య వస్తే.. ఎమ్మెల్యే దగ్గరకు వెళ్ళాలంటే తన అనుచరులతో కలిసి వస్తేనే పని అయ్యేట్టుగా చేయడం, అనుచరులు సరిగా పట్టించుకోకపోవడంతో తదితర అంశాలు జాజాల ఓటమికి ప్రధాన కారణంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు భావిస్తున్నారు.

సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి



సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-మద్నూర్

సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని పోలీస్ శాఖ సూచించింది. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మద్నూర్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలకు సైబర్ నేరస్తుల నుండి ఫోన్ కాల్ వస్తే అలాంటి ఫోన్ కాల్ కు ఎలాంటి సమాచారం ఇవ్వరాదని ఆధార్ నెంబర్ గాని అకౌంట్ నెంబర్ గాని ఓటీపీ నెంబర్ గాని ఫోన్ కాల్ చేసిన వారికి ఇవ్వకూడదని ప్రజలకు తెలియజేశారు. మోసాలకు పాల్పడేందుకు రుణమాఫీ అయిందని, దాని కోసం అకౌంట్ నెంబర్ చెప్పాలని, ఆధార్ నంబర్ చెప్పండి మీకు ఓటిపి నంబరు వస్తే దాన్ని చెప్పాలని ఎక్కడెక్కడినుండో ఫోన్ కాల్ వస్తాయని అలాంటి ఫోన్ కాల్స్‌కు నమ్మవద్దని తెలియజేశారు. గ్రామాల్లో ఏదేదో వస్తువులు అమ్ముకుంటూ గల్లీలో తిరుగుతూ వ్యాపారాలు చేసేవారు మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా గ్రామంలో గల్లీలో అనుమానంగా కనిపిస్తే అలాంటి సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ అవగాహన సదస్సులో ఏఎస్ఐతో పాటు పోలీస్ కానిస్టేబుల్ పెద్ద సంఖ్యలు ప్రజలు పాల్గొన్నారు.

8న జడ్పీ మీటింగ్

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం ఈ నెల 8 న ఉదయం పదిన్నర గంటలకు కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు జిల్లా పరిషద్ చైర్ పర్సన్ దఫెదర్ శోభ రాజు అద్యక్షతన నిర్వహించనున్నట్టు జెడ్పి సీఈఓ సాయ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషద్ సభ్యులు, ప్రజాప్రతినిధులు లేవనెత్తే పలు అంశాలకు సంబంధి ంచి అధికారులు పూర్తి సమాచా రంతో సకాలంలో సమావేశానికి హాజరు కావలసినదిగా అయన అధికారులకు విజ్ఞప్తి చేశారు.

రక్తదానానికి ముందుకు రండి

● ప్రభుత్వ వైద్యశాలలో రక్త నిల్వలు లేకపోవడంతో రోగులకు తీవ్ర ఇబ్బందులు



నవతెలంగాణ-కామారెడ్డి

రక్తదానం చేసేందుకు దాతలు ముందుకు రావాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ వైద్యశాలలో రక్తనిల్వలు నిండుకోవడంతో అత్యవసర సమయంలో రక్తం అందక రోగులకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని, కావున దాతలు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని సూచిస్తున్నారు.

దేవునిపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి బాలయ్య (45) క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ఆయనకు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరమని వారి కుటుంబ సభ్యులు ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో దోమకొండ మండల కేంద్రానికి చెందిన రక్తదాత సురేందర్ వెంటనే స్పందించి కామారెడ్డి ప్రభుత్వ వైద్యశాలలోని రక్తనిధి కేంద్రంలో సకాలంలో రక్తాన్ని అందజేసినట్టు తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని మద్దికుంటలో సోమవా రం నా రెడ్డి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించారు. గ్రామానికి చెందిన బెస్త సురంగాల రాజయ్య, గిరి శివరాజు ఇరువురు అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యాన్ని నా రెడ్డి స్వచ్ఛంద సంస్థ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా మోహ న్ రెడ్డి మాట్లాడుతూ.. తోటి వారు ఆపదలో ఉన్నప్పుడు, మానవత దృక్పథంతో ఆదుకోవా ల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్య క్రమంలో వైస్ ఎంపీపీ ముత్తినేని రవీంద ర్రావు, గిద్ద ఎంపిటిసి ప్రవీణ్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు పెండ్యాల నర్సారెడ్డి, బండి ప్రవీణ్, దుంపల బాలరాజ్, గజ్జల చిన్నరాజు, కుల పెద్దలు, తదితరులు ఉన్నారు.

బీసీ కుల జనగణన చేపట్టాలి

● బిఎల్ఎఫ్ చైర్మన్ నల్లా సూర్యప్రకాష్



మాట్లాడుతున్న బిఎల్ఎఫ్ చైర్మన్ సూర్యప్రకాష్

నవతెలంగాణ-కామారెడ్డి

రాష్ట్రంలో నూతనంగా ఏర్పడబోయే కాంగ్రెస్ తన ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఆరు గ్యారంటీల కంటే అత్యంత కీలకమైన వాగ్దానం బిసి కులాల జనగణన చేపట్టాలని బిఎల్ఎఫ్ చైర్మన్ నల్లా సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బీఎల్ఎఫ్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా బిఎల్ఎఫ్ అభ్యర్థులు 36 స్థానాల్లో పోటీ చేయడం ద్వారా తమ రాజకీయ విధానాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయగలిగినట్టు తెలిపారు. తాత్కాలికంగా ఆధిపత్య కులాల యాజమాన్యంలోని రాజకీయ పార్టీలు బీఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ లు విపరీతంగా డబ్బులు పంచడం వల్ల బహుజన వామపక్ష పార్టీల అభ్యర్థులకు ఓట్లు సీట్ల సాధిచలేకపోయాయని అన్నారు. బిఎల్ఎఫ్ అభ్యర్థులకు ఓట్లు వేసిన ప్రజలకు ఎన్నికల పని చేసిన నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్, బిఎల్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.సిద్దిరాములు, రాష్ట్ర నాయకులు, యం, ఆంజనేయులు, వడ్ల సాయి కృష్ణ, సిరిగాద సబిత, గంగ మణి, తదితరులు పాల్గొన్నారు.

నిధులు తెచ్చి కామారెడ్డి అభివృద్ధికి కృషి చేశా

● లోటు పాట్లు సవరించుకొని బలమైన ప్రతిపక్షంగా ప్రజల పక్షాన ఉంటాం : మాజీ విప్ గంపగోవర్ధన్



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్

నవతెలంగాణ-కామారెడ్డి

కేసీఆర్ ప్రోద్బలంతో అనేక నిధులు తీసుకువచ్చి కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కృషి చేసినట్టు మాజీ విప్ గంపగోవర్ధన్ తెలిపారు. ప్రజాతీర్పును శిరసావహిస్తామని, లోటు పాట్లు సవరించుకొని బలమైన ప్రతిపక్షంగా ప్రజల పక్షాన ఉంటామని తెలిపారు. కామారెడ్డి నుంచి గెలుపొందిన వెంకటరమణారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. 2014లో తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజల కోరిక మేరకు తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరి ప్రజలకు సేవ చేసినట్టు తెలిపారు. కెసిఆర్ కామారెడ్డిలో ఓడిపోవడానికి గల లోటుపాట్లను, కారణాలను తెలుసుకొని వాటిని సవరించుకునేందుకు కృషి చేస్తామన్నారు. ప్రతిపక్షంలో ఉండి ప్రజలకు సేవ చేస్తామన్నారు. గత 15 సంవత్సరాలుగా తనను గెలిపించి, ఆదరించిన మీడియా మిత్రులకు, కామారెడ్డి నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. తాను అధికారంలో లేకపోయినా కామారెడ్డి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు.

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలను అందిస్తామనని మేనిఫెస్టోలో ప్రకటించిందని, వాటిని అమలు చేసి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.

బిజేపి పార్టీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి తన స్వంత ఆస్తులు అమ్మి 150 కోట్ల రూపాయలతో స్వంత మానిఫెస్టో అమలు చేస్తానని చెప్పడం గొప్ప విషయం అలాంటి రాజకీయ నాయకులు అరుదుగా ఉంటారన్నారు. రమణా రెడ్డి తయారు చేసిన మానిఫెస్టోలో ఉన్న ఆసుపత్రి, పాఠశాలలను నిర్మించి, మిగతా వాటిని అమలు చేసి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక పనులు చేసినప్పుడు ప్రజల పక్షాన నిలబడి పోరాడనున్నట్టు తెలిపారు.

గెలుపు ధీమాలో ఓటమి

- ఓటర్లు స్పందించినా.. నేతలు స్పందించలే
- బాన్సువాడలో కాంగ్రెస్‌ను ముంచేసిన కోవర్టులు..?

నవతెలంగాణ-నసురుల్లాబాద్

బాన్సువాడ నియోజకవర్గ ఎన్నికల్లో విజయం సాధించాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహాలు రచించింది. కానీ బాన్సువాడలోని కొందరు ఇతర పార్టీలకు కోవర్టులుగా మారడంతో బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి ఓటమికి కారణమైందని కాంగ్రెస్ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. నియోజకవర్గంలో ఏ గ్రామాల్లోకి వెళ్లిన ప్రతి కార్యకర్త నోటా అధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి గెలవబోతున్నారనే మాట ప్రచారం జోరుగా సాగింది. కొందరు కోవర్టులకు పనిచేయడమే దీనికి కారణమని కాంగ్రెస్ పార్టీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. 2023 ఎన్నికల్లో రాష్ట్రంలోనే ప్రభుత్వం మారాలనే ప్రజల నినాదంతో ముందుకు సాగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రవీందర్ రెడ్డి గ్రామాల్లో మార్పుపై అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యపరిచారు. ఈ సారి బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేందుకు వ్యూహాత్మకంగా పని చేశారు. కాంగ్రెస్ అధిష్టానం మేరకు మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో వెళుతూ ప్రదాన నాయకులను, కార్యకర్తల మద్దతు కావాలంటూ వేడుకున్నారు. బాన్సువాడ నియోజకవర్గం లో మార్పు జరగాలని ప్రజలు ఆకాంక్షిస్తు, మీ మద్దతు కావాలంటూ నాయకులను కలిసి అభ్యర్థించారు.

బాన్సువాడ నియోజకవర్గ అభ్యర్థిగా నామినేషన్ వేసి పది రోజులపాటు గ్రామాల్లో తిరుగుతూ ప్రజలను కలిసి మద్దతు కావాలంటూ కోరారు. నవంబర్ 15 నుంచి ఎన్నికల ప్రచారంలోకి అడుగుపెట్టారు. 15 రోజుల్లో కుటుంబ సమేతంగా బాన్సువాడ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తిరుగుతూ ప్రచారం ముగించుకున్నారు. కానీ మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి వెంట ఉన్న కొందరు నాయకులు కోవర్టులుగా పనిచేశారని, ఎన్నికలకు మూడు రోజుల ముందుగానే మండల నాయకులకు కార్యకర్తలకు ఆశ చూపి నిరాశపర్చారని కొందరు నాయకులు వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎన్నికల మూడు రోజుల ముందు నుంచే అభ్యర్థి పక్కనున్న నాయకులు ఫోన్ లిఫ్ట్ చేయకుండా గ్రామ నాయకుల సమస్యలు వినకుండా నిర్లక్ష్యం చేశారని, ఓ గ్రామ నాయకుడు వలస వెళ్లిన వారికి తిరుగు ప్రయాణం కోసం చేసిన ఖర్చులు, ఉదయం టిఫిన్ కోసం ఖర్చు చేసిన డబ్బులు ఇవ్వక పోవడంతో కన్నీరుమున్నీరైయ్యారు.



ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని నియోజకవర్గ ప్రజలు ధీమాగా ఉన్నా అభ్యర్థి వెంట ఉన్న ప్రధాన అనుచరులు నిర్లక్ష్యం చెయ్యడం వలనే ఏనుగు రవీందర్ రెడ్డి ఓటమి చెందారు. ఓ ప్రధాన నేత కార్యకర్తలతో మాట్లాడుతూ ఒక వాడ, ఒక గ్రామం ఓట్లు రాకపోతే పోనీలే మనం గెలుస్తున్నాం అనే ధీమాతో చివర్లో గ్రామ నాయకులను పట్టించుకోకపోవడంతో ఓటమికి కారణ మైందని ఆరోపణ ఉంది.

పార్టీలో ఉంటూనే దెబ్బ కొట్టే ప్లాన్..

కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి వెంట ఉన్న కొందరు సీనియర్ నాయకులు వారు ఏ పార్టీలో తిరిగిన ఆ పార్టీ ఓటమి పాలైతుందనే ఆరోపణ ఉంది. జరిగిన ఎన్నికల్లో పలు నాయకులకు ఇచ్చిన బాధ్యతలను మరచి పోవడం వలనే ఈ ఓటర్ ఓటమికి కారణమైందన్నారు. మండల గ్రామాల సీనియర్ నాయకులు కార్యకర్తలు రాత్రింబవలు అనే తేడా లేకుండా ఎంతో కష్టపడి ఎన్నికల్లో ప్రచారం చేస్తుండగా ఏనుగు రవీందర్ రెడ్డి పక్కనున్న కొందరు సీనియర్ నాయకులు వారి శ్రమ నీ పట్టించుకోకుండా అవహేళన చేశారని ఆరోపణ ఉంది. ఈ నాయకులు ఎక్కడ ఉంటే ఆ పార్టీని ఓడిస్తారు. దీంతో పాటు లోకల్ అంశం సైతం ప్రధానంగా మారింది.

అతి నమ్మకమే.. నిండా ముంచింది

- షకీల్ ఓటమికి అనేక కారణాలు
- అవినీతి, ఆరోపణలు, నాయకుల తీరు కారణమే
- ప్రజా సమస్యలపరిష్కారంలోను నిర్లక్ష్యం

నవతెలంగాణ-బోధన్

బోధన్ ఎమ్మెల్యేగా 10 సంవత్సరాలు పరిపాలించిన షకీల్ ఆమేర్ తన నిర్లక్ష్యం, గెలుస్తాననే అతి నమ్మకమే ఆయన ఓటమికి కారణమని బోధన్‌లో పలువురు పేర్కోంటున్నారు. బోధన్ అసెంబ్లీ ఎన్నికల సంగ్రామం బీఆర్ఎస్, కాంగ్రెస్ ,బీజేపీ పార్టీలమధ్య హెూరాహెూరీగా కొనసాగింది. ఎన్నికల ఫలితాలపై సైతం నియోజకవర్గ ప్రజల్లో గెలుపు ఎవరిదోననే ఉత్కంఠ నెలకొంది. చివరికి ఎమ్మెల్యే షకీల్ పై మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి అత్యల్పంగా 3062 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థి మోహన్ రెడ్డి సైతం 33555 ఓట్లు సాధించి తన సత్తా చాటారు.



ఈ ఎన్నికల్లో షకీల్ ఆమేర్ గెలుపొందడానికి తీవ్రంగా శ్రమించారు. అయినా 63901 వేల ఓట్లు సాధించి కొద్దిపాటి ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆయన తన అనుచరులకు, పార్టీ నాయకులకు మాత్రమే అందుబాటులో ఉండడం, ఎవరైనా ఫోన్ చేసినా స్పందించకపోవడం, గ్రామాల్లో సమస్యలు పరిష్కారంలో కొంత విఫలం కావడం వంటివి ప్రజలకు కొంత నిరాశకు గురిచేశాయి. అంతేకాకుండా ప్రభుత్వం తీసుకొచ్చిన డబుల్ బెడ్ రూం పథకం బోధన్ నియోజకవర్గంలో పూర్తిగా విఫలమయింది. నియోజకవర్గంలో అవసరమున్నంత మేరకు డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం జరగకపోవడం, నిర్మించిన వాటిని పంపిణీ చేయకపోవడం లాంటివి ప్రజల్లో ఎమ్మెల్యే షకీల్‌పై వ్యతిరేకతకు కారణమయింది. బోధన్ పట్టణ శివారు పాండుఫారంలో సుమారు 400 డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఏండ్లు గడిచినా వాటిని లబ్దిదారులకు పంపిణి చేయలేదు. అలాగే అమ్దాపూర్, కుమ్మన్ పల్లి గ్రామంలో సైతం డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి పంపిణీ చేయలేదు. దీంతో పాటు లబ్దిదారులు అప్పులు చేసి ఇండ్లు పూర్తి చేసుకుంటే బిల్లులు సక్రమంగా అందలేదు. దళితబంధు, బీసీ బంధు పథకం ఆయా సామాజిక వర్గాల ప్రజలలో ప్రభుత్వంపై వ్యతిరేకతకు కారణమైంది. ఇలా ప్రజలలో అసహనం వ్యక్తం అయి ఓటమికి ఇదొక కారణమైంది. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులకు ఇచ్చిన హామీలు అమలుచేయడంలో నిర్లక్ష్యం మూలంగా స్థానిక ప్రజాప్రతినిధులలో ఎమ్మెల్యేపై వ్యతిరేకత మొదలైంది. ఎన్నికల సంధర్భంగ ప్రచారంలో కొంతమంది ఇతర పార్టీలకు అనుకూలంగా పని చేశారనే ఆరోపణలు వచ్చాయి. ఎమ్మెల్యే బోధన్‌లో ఎప్పుడు వచ్చిన కొంతమంది నాయకులకు సమయమిచ్చేవారని, మిగతా వారిని పట్టించుకోవడం లేదనే ఆరోపణలు గతంలోనే వ్యక్తమయిన ఆయన పట్టించుకోకపోవడంతో ఎన్నికల సంధర్భంగ చాలామంది పార్టీని వీడి కాంగ్రెస్, బీజేపీలో చేరిన ఘటనలు ఉన్నాయి.

వ్యతిరేకత ఉన్నా సర్దుకోలే..

ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ మొదటి పర్యాయం విజయవంతంగా తన పదవీకాలం పూర్తి చేసినా రెండవ సారి ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటి నుంచి ఆయన నియోజకవర్గంలో సక్రమంగా సమయం ఇవ్వక నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు వారి సమస్యలు చెప్పుకోవలసిన సంధర్భంలో ఇబ్బందులు పడ్డారు. అలాగే ఎమ్మెల్యే షకీల్ అభివృద్ధి పనుల్లో పర్సెంటేజీలు, అవినీతికి తెరలేపారనే ఆరోపణలు, విమర్శలు వచ్చాయి. అయినా ఆయన మారలేదని పలువురు పేర్కోన్నారు. అలాగే రానురాను నాయకులను, కార్యకర్తలను సరిగా పట్టించుకోలేదనే విమర్శలు వచ్చాయి. దాంతో నాయకులలో ఎమ్మెల్యే షకీల్ పై వ్యతిరేకత పెరిగి ఓటమికి కారణమైందనే ఆరోపణలు ప్రస్తుతం వినిపిస్తున్నాయి. బోధన్ పట్టణంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఆయనకు మజ్లిస్ పార్టీ కౌన్సిలర్లు పట్టణ అభివృద్ధిపై నిలదీయడంతో ఎమ్మెల్యే వారిపై హత్యాయత్నం లాంటి కేసులు నమోదు చేసి జైలుకు పంపారు. ఆ ఘటనలో మున్సిపల్ చైర్మెన్ తూము పద్మ భర్త తూము శరత్ రెడ్డిని కారణంగా చూపి కేసులు వేశారనే ఆరోపణలు వచ్చాయి. అలాగే పట్టణంలో ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టించే ఘటనలో కూడా కౌన్సిలర్ శరత్ రెడ్డిని టార్గెట్ చేసి అతనితో పాటు పలువురిపై కేసులు నమోదు చేయడం ఎమ్మెల్యే తీరుపై విమర్శలకు దారితీసింది. పై ఘటనల సందర్భంగా ఆయా సామాజిక వర్గాల ప్రజల్లో ఎమ్మెల్యేపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దాంతో ఈ ఎన్నికలలో సీఎం కేసీఆర్ ప్రచార సభకు వచ్చిన, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నియోజకవర్గ బాధ్యులుగా వ్యవహరించినా, ప్రభుత్వంపై, షకీల్ ఆమేర్ పై ఉన్న ప్రజా వ్యతిరేకత కారణంగా, ద్వితీయ శ్రేణి నాయకుల లోపం కారణంగా షకీల్ ఓటమికి నాంది అయిందని నియోజకవర్గంలో జోరుగా చర్చలు కొనసాగుతున్నాయి.



కారు ఓటమికి

ఖద్దర్ బట్టలే కారణమా..?

- నాయకుల మధ్య సమన్వయ లోపంతో కామారెడ్డిలో కేసీఆర్ ఓటమి
- నాయకులపై నాన్ లోకల్ ఇన్‌చార్జీల పెత్తనం
- సంక్షేమ పథకాల అమల్లో లోటుపాట్లు పసిగట్టని పార్టీ

నవతెలంగాణ-భిక్కనూర్

కామారెడ్డి నియోజకవర్గం నుంచి కేసీఆర్ పోటీ చేసినా ఓడిపోవడానికి కారణం ఖద్దర్ బట్టల నాయకులే కారణమని ఆ పార్టీ నాయకుల నుంచే ఆరోపణలు వ్యక్తమవుతున్నా యి. అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సమయంలో భిక్కనూరు పట్టణ కేంద్రంలో కేటీఆర్ ప్రచార సభలో ప్రజలు, మేము బాగానే ఉంటామని మన మధ్యలో ఉన్న తెల్ల అంగీల ఖద్దర్ నాయకుల వలనే ఇబ్బందులు ఉంటాయని కేటీఆర్ తెలిపారు. ప్రస్తుతం ఓటమి అనంతరం కెసిఆర్ ఓటమికి గల కారణం మధ్యలో ఉన్న ఖద్దర్ బట్టల నాయకులు కింది స్థాయి వరకు పూర్తిస్థాయిలో ప్రచార లోపం, ఓటర్లను ప్రసన్నం చేసుకోకపోవడమే ప్రధాన కారణంగా కనిపిస్తుంది.

కామారెడ్డి నియోజకవర్గం లోని మాచారెడ్డి, దోమకొండ, బిబిపేట్, భిక్కనూర్, రాజంపేట, కామారెడ్డి పట్టణంలోని నాయకులలో సమన్వయ లోపం, ఒకరి కంటే ఒకరు మేమే ఎక్కువ అన్న భావన, పార్టీని గెలిపించడం కంటే ఒకరిపై ఒకరు తప్పులను అధిష్టానానికి తెలపడం వంటివి ప్రధానంగా ఎన్నికల సమయంలో చోటుచేసుకున్నాయి. కేసీఆర్ పోటీ చేస్తున్న సందర్భంగా చాలామంది నాయకులు తమకు లాభం చేకూరుతుందని ఆశతో ఎదురుచూశారు. ఎన్నిక సందర్భంగా ఎవరికి ఎలాంటి లాభం లేకపోవడం కారణంగా నిరుత్సాహం చెందారు.

నాన్‌లోకల్ పెత్తనం

నాన్ లోకల్ నాయకులను లోకల్ నాయకులపై పెత్తనం చెలాయించడం, ప్రతి విషయాన్ని అధిష్టానానికి తెలపడం, ప్రచారం వివరాలు, ఖర్చుల వివరాలు, ఎప్పుడు, ఎక్కడికి వెళ్లాలన్నా ఏ రోజు ఎక్కడ ప్రచారం చేయాలన్నా పూర్తి వివరాలు బూత్ కమిటీ సభ్యులు అధ్యక్షులకు సమాచారం ఇవ్వడం, ప్రచారం చేసిన తమకు ఎలాంటి లాభం లేని కారణంగా నిరుత్సాహం చెందడం వలన ఓటమికి కారణంగా కనిపిస్తుంది. ప్రచారం సమయంలో ప్రభుత్వ పథకాలు అందలేవని ఓటర్లు ప్రశ్నిస్తే సముదాయించే ప్రయత్నం చేయలేని కారణంగా, మరోసారి గెలిచిన తర్వాత తప్పకుండా ప్రభుత్వ పథకాలు వస్తాయని ఓటర్లను నమ్మించే క్రమంలో విఫలమైనట్లు తెలుస్తుంది.